క్లుప్తంగా

10 నుంచి మండల స్థాయిలో 'ఆడుదాం ఆంధ్రా'

మొవ్వ: ఈ నెల 10వ తేదీ నుంచి మొవ్వ గ్రామంలోని శ్రీ మండవ కనకయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జీ సుధాప్రవీణ్ సూచించారు. పీడీలకు, సచివాలయ సిబ్బందికి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. 23వ తేదీ వరకు నిర్వహించే ఈ పోటీలకు పీడీలు, సచివాలయ సిబ్బంది సమాయత్తం కావాలన్నారు. 16 సచివాలయాల నుంచి కబడ్డీ,ఖోఖో, క్రికెట్, వాలీబాల్, షటిల్ నిర్వహిస్తామన్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడా కారులు ఈ నెల 24వ తేదీ నుంచి 30 తేదీ వరకు పామర్రు నియోజకవర్గ పోటీల్లో పాల్గొనారు.పీడీలురామారావు, మనోహరి, నాగశివ, బసవయ్య, వర్మపాల్గొన్నారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో హుండీ కానుకలను శనివారం లెక్కించనున్నట్లు సహాయ కమిషనర్ నేల సంధ్య శుక్రవారం తెలిపారు. గుడివాడ డివిజన్ ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో వివిధ ఆలయాల మేనేజర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు. ఆసక్తి ఉన్న స్థానికులు పాల్గొనవచ్చన్నారు.

వలంటీర్ల నియామకం



ముదినేపల్లి రూరల్: గ్రామ సచివాలయ వలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు జరిగేందుకు సహకరించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పి.మల్లీశ్వరి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నియమితులైన గ్రామ వలంటీర్లకు నియామక పత్రాలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థకు మంచి పేరు తీసుకువచ్చేలా వలంటీర్లు కృషి చేయాలన్నారు. తమ పరిధిలోని ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వపరంగా అందాల్సిన సాయాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, రాచూరి కుమార్, దివి సతీష్, పేర్ని పృధ్వీ పాల్గొన్నారు.

మండలంలో 144 సెక్షన్

ముదినేపల్లి రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎలాంటి జూదాలు నిర్వహించకుండా ఈనెల 18వ తేదీ వరకు మండలంలో 144 సెక్షన్ విధించినట్లు తహసీల్దార్ కె.శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోడిపందేలు, పేకాట, ఇతర జూదాల అనధికారికంగా మద్యం విక్రయాలు జరపకుండా ఈ సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. పండుగ సందర్భంగా ఎలాంటి జూదాలు నిర్వహించినా ఇందుకోసం ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు స్థలాలు కేటాయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మండవల్లి: మండలంలోని కొర్లపాడులో ఉప సర్పంచ్ చందు రత్నకుమారి ఆధ్వర్యాన ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం అవగాహన కల్పించారు. వారి అనుభవాలు, అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎలు హుస్సేన్, మధు, ఎంటి కాంతమ్మ, మండల ఇన్‌చార్జి గౌతమ్‌కుమార్, నాగ విజయ, ఐసీఆర్పీలు రామారావు, నాగవాణి, నళిని, అనుష, రైతులు, వి.కృష్ణమూర్తి, జి.కృష్ణమూర్తి, ప్రసాదు, కె.సత్యనారాయణ, సత్యవతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

9 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మండవల్లి: మండలంలో ఈనెల 9వ తేదీ నుంచి 26 వరకు వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీకే వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9న కానుకొల్లు, అల్లినగరం, 10న లింగాల, పెరికెగూడెం, 11న కొర్లపాడు, మండవల్లి, 12న అయ్యవారిరుద్రవరం, అప్పాపురం, 13న భైరవపట్నం, ప్రత్తిపాడు, 17న కొవ్వాడలంక, మణుగునూరు, 18న పెనుమాకలంక, నందిగామలంక, 19న ఇంగిలిపాకలంక, మూడుతాళ్లపాడు, 20 గన్నవరం, మొఖాసాకలవపూడి, 21న సింగనపూడి, పసలపూడి, 22న చింతలపూడి, పుట్లచెరువు, 23న ఉనికిలి, నుచ్చుమిల్లి, 24న తక్కెళ్లపాడు, పుట్లచెరువు, 25న చావలిపాడు, చింతపాడు, 26న లోకుమూడి గ్రామాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీఎస్ఐ చర్చి సొమ్ము దుర్వినియోగంపై కేసు

గుడివాడరూరల్: సీఎస్ఐ చర్చి సొమ్ము దుర్వినియోగం అయ్యిందని విజయవాడకు చెందిన వృద్ధుడు ఆర్.ప్రేమ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ బి.తులసీధర్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం గుడివాడ రైల్వే స్టేషన్‌రోడ్‌లోని సీఎస్ఐ క్రైస్ట్ చర్చి, పాలకవర్గం, సీఎస్ఐ కృష్ణ, గోదావరి డయోసీస్ బిషప్ తంటేపూడి జార్జి, ప్రస్తుత చర్చి పాస్టర్ కె.కమల సుధాకర్, సెక్రటరీ డాక్టర్ గుజ్జుల సుధాకర్ బాబు, ట్రెజరర్ జి.డేవిడ్ రత్నరాజు, మాజీ సెక్రటరీ ఎమ్మెస్ విజయరావు, కోశాధికారి గుజ్జుల కిషోర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

జగనన్న పాలనలోనే సంక్షేమం



పెదపాలపర్రు సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



గుడివాడలో పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు అవుతున్నాయని జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య అన్నారు. మండలంలోని పెదపాలపర్రులో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ పాలనలో పచ్చచొక్కాల కార్యకర్తలకే సంక్షేమ పథకాలు పరిమితం కాగా, జగనన్న పాలనలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు వర్తింపచేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ పతాకాన్ని, సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు మెరుగమాల వెంకటేశ్వరరావు, ఈడే వెంకటేశ్వరరవు, గంటా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

గుడివాడరూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు వివరించారు. పట్టణంలో 29వ వార్డు వడ్డేవారి వీధిలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఆ వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అధికారంలోకి తీసుకువస్తే రాష్ట్రంతో పాటు గుడివాడ నియోజకవర్గం, పట్టణం కూడా మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ బాజీ, లోయ రాజేష్, రేమల్లి నీలాకాంత్, ఎ.కృష్ణమోహన్, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఈ ప్రభుత్వం కలకాలం ఉండాలి నాయనా..!



కంకిపాడు వెళ్లి పాతాళేశ్వరమ్మకు పెన్షన్ అందిస్తున్న వలంటీర్

పామర్రు: ఈ ప్రభుత్వం కలకాలం ఉండాలి నాయనా అంటూ పెన్షనర్ చెరుకూరి పాతాళేశ్వరమ్మ దీవించింది. వివరాలిలా ఉన్నాయి.. పామర్రు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన రహదారి మూసా వారి వీధిలో నివాసం ఉంటున్న చెరుకూరి పాతాళేశ్వరమ్మకు ప్రభుత్వ వృద్ధాప్య పెన్షన్ వస్తోంది. ఆమె అనారోగ్య సమస్యల కారణంగా కంకిపాడులో బంధువుల ఇంటి వద్ద ఉంటూ వైద్యసేవలను పొందుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వలంటీర్ ఆర్ గోపి శుక్రవారం కంకిపాడు వెళ్లి పాతాళేశ్వరమ్మకు వెళ్లి పెన్షన్‌ను అందజేశారు. దీనితో పాతాళేశ్వరమ్మ ఆనందానికి హద్దులు లేవు. ఇంత దూరం వచ్చి పెన్షన్ ఇచ్చినందుకు వలంటీర్లను అభినందించడమే కాకుండా ఈనెల నుంచి రూ.3 వేలు పెంచి పెన్షన్ ఇస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కలకాలం ఉండాలని ఆశీర్వదించారు.

నేడు పామర్రులో ఎమ్మెల్యే పర్యటన

పామర్రు: మండల పరిధిలో శనివారం నిర్వహించే పలు కార్యక్రమాలలో పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది రాంబాబు శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 9గంటలకు మండలంలోని ఐనంపూడి గ్రామంలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమం, ఉదయం 10.30 గంటలకు కొత్త పెదమద్దాలి గ్రామంలో శ్రీ దాసాంజనేయస్వామి ఆలయంలో జరిగే ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొంటారని అన్నారు. ఉదయం 11 గంటలకు అదే గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, సచివాలయం భవనం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు



పోలుకొండ గ్రామంలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శిరీష, పోలీస్ సిబ్బంది

గుడివాడరూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నందివాడ మండలంలో కోడిపందేలు, పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నందివాడ ఎస్ఐ పి.శిరీష హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశానుసార గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో కోడిపందేలు, పేకాట, ఇతర జూదాల నిర్వహించకుండా ఉండేందుకు గ్రామస్తులకు శుక్రవారం సాయంత్రం అవగాహన సదస్సును పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శిరీష మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పోలుకొండ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. గ్రామస్తులకు పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా జూదాలు నిర్వహిస్తే ప్రజలకు పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పోలుకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బలమైన సంకల్పం ఉండాలి



మండవల్లి: మండలంలోని చింతపాడులో శుక్రవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన హెచ్ఎం కేఎస్ఎస్ రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్‌కుమార్ మాట్లాడుతూ అభిరుచి అనేది విద్యార్థికి తన కిష్టమైన సబ్జెక్టును గుర్తించడంలో సహాయపడి మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యకు బాటలు వేస్తుందన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే బలమైన సంకల్పంను మెదడుతో అనుసంధానం చేసి కృషి చేస్తే సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొండ్రెడ్డి సత్యనారాయణ, కోశాధికారి గుర్రం శ్యాంకుమార్, చింతపల్లి వెంకటనారాయణ, సభ్యులు ఎం.సీత, ఎండీ గాలిబాబు, గాయత్రి బాలాజీ, సీహెచ్ జయప్రకాష్, ఇ.పాండురంగ విఠల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



చిన్నారికి బహుమతి అందజేస్తున్న పుట్టి హరికుమార్, యాదవ సంఘ నాయకులు

గుడివాడరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థుల విద్యాభివృద్ధికి శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సహకారం అందిస్తామని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల (ఓల్డ్‌టౌన్)లో విద్యనభ్యసిస్తూ అత్యంత ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రతి నెలా అందజేసే ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శివ ఇంటరీయల్ అధినేత మెరుగుమాల శివ సౌజన్యంతో చదువు, ఆట, పాటల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పుట్టి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణతో విద్యనభ్యసిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని, సమాజంలో విద్యద్వారానే గుర్తింపు లభిస్తుందని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు పల్లపోతు వెంకట నాగబాబు, కంతేటి హరిబాబు, ప్రముఖుడు బొగ్గరపు తిరుపతయ్య, యాదవ సంఘ మహిళా కార్యదర్శి కుంభం నాగమణి, పాఠశాల హెచ్ఎం నాగమణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరకు నరికిన 24 గంటలలోపే కర్మాగారానికి తరలించాలి



పమిడిముక్కల: చెరకు నరికిన 24 గంటలలోపే కర్మాగారానికి తరలించాలని ఉయ్యూరు చెరకు పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త సుధారాణి సూచించారు. మండలంలోని తాడంకి గ్రామంలో జిల్లా రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డీఆర్సీ డీడీఏ జ్యోతి రమణి, ఏడీఏ శ్రీనివాస్, ఉయ్యూరు చెరకు పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త సుధారాణి చెరకు పంటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఓ గణేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్ల పంపిణీ




పెన్షన్‌ను అందజేస్తున్న అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, చిత్రంలో వైస్‌ఎంపీపీ శ్రీనివాసరావు

పామర్రు: పేదల ముంగిటకే మెరుగైన సేవలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోందని పామర్రు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామంలోని 20వ వార్డు బాపూజీ పేటలో జగనన్న ప్రభుత్వం పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ సహకారంతో కొత్తగా మంజూరు చేసిన పెన్షన్‌లను శుక్రవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో పెన్షన్‌లను సక్రమంగా అందించకుండా ప్రజలకు తీరని అన్యాయం చేశారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా కుల మత ప్రాంత పార్టీ అని తేడాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సామాజిక పెన్షన్‌లను సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న ఎలుభూది కళ్యాణి, సంకా వెంకట ప్రభావతిలకు కొత్త పెన్షన్‌లను రూ.3 వేలుచొప్పున అందజేశారు. వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల ఆర్బీకే అధ్యక్షులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు సభ్యుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, వార్డు మెంబర్లు కూతాడి లక్ష్మీ శశిరేఖ, శ్రీహరి, నరసింహారావు, నాగేంద్రరరావు, వలంటీర్లు వీరంకి ఉషారాణి, పడమట అనిత పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులు అన్ని రంగాల్లో ముందుండాలి

జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



దత్తాశ్రమంలో సమావేశమైన నాయీ బ్రాహ్మణులు

కైకలూరు/మండవల్లి: నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో ముందుండాలని ఏలూరు జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కుప్పాక వెంకటేశ్వరరావు అన్నారు. గుడివాడ రోడ్ దత్తాశ్రమంలో కైకలూరు నియోజకవర్గ విజయ శ్యామల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యాన ఆత్మీయ సమావేశంశుక్రవారం జరిగింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను కమ్యూనిటీ హాలుకు స్థలాన్ని కేటాయించాలని కోరాలని నిర్ణయించారు. జిల్లా సంఘం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లంకా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పర్ల నాగరాజు, సెక్రటరీ వీరవెంకట సత్యనారాయణ, వీరాస్వామి, కైకలూరు నియోజకవర్గ సంఘ గౌరవాధ్యక్షుడు లంకా రత్నారావు, మార్టూరు వెంకటేష్(పండు), సూర్యనారాయణ, భీమవరం శ్రీనివాసరావు, కొత్తకోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ

కైకలూరు: మడమ తిప్పని, మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల నుంచి పింఛన్ రూ.3,000 అందిండంపై గ్రామాల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. పెంచికలమర్రులో సర్పంచ్ జయమంగళ కాసులు ఆధ్వర్యాన 8 మందికి నూతన పింఛన్లతో కలిపి 365 పింఛన్లు గ్రామంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ టీడీపీ పాలనలో పింఛన్లు కోసం ఎండలో నిలబడాల్సి వచ్చేదన్నారు. నేడు రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందిస్తున్నామన్నారు. కొల్లేరు గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వీఆర్వో బసవరత్నం, ముంగర కొండలరావు, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

తోట్లవల్లూరు: వృద్ధుడి అదృశ్యంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. మండలంలోని పెనమకూరుకు చెందిన వంపుగాని మోషే (83) గత నెల 23న ఉదయం 9 గంటలకు ఘంటసాల వెళ్లి వస్తానంటూ ఇంటి నుంచి వెళ్లాడు. ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. మోషే ఆచూకీ కోసం ఎంత ప్రయత్నించినా లభ్యం కాకపోవటంతో కుమార్తె జి.వెంకటేశ్వరమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలియజేశారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

అట్టహాసంగా ఏఎంసీ ప్రమాణ స్వీకారోత్సవం



చైర్మన్ వీర్రాజును అభినందిస్తున్న మోషేన్‌రాజు, ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని దృష్టిలో ఉంచుకుని కైకలూరు ఏఎంసీ ద్వారా రైతులకు సేవలు అందించాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ నూతన కార్యవర్గాన్ని కోరారు. కై కలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఏఎంసీ సెక్రటరీ బి.సౌజన్య గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), అధ్యక్షులుగా చేబోయిన వీర్రాజు, ఉపాధ్యక్షులుగా ఉచ్చుల చినరాజు, సభ్యులుగా విభూది జ్యోతిబాబు, కన్నా కుమారి, జామి రాంబాబు, తుపాకుల పద్మ, షేక్ మూసా, గిరిటిపల్లి పార్వతీ, బావిశెట్టి సౌమ్య, నిడుమోలు కుమారి, ముంగర అచ్చమ్మ, కోనాల అనితారాణి, గండ్ల మురళీకృష్ణ, ఉండ్రమట్ల ఏసుబాబు, యలవర్తి వెంకటపద్మావతి, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు పంజా రామారావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, నూతన చైర్మన్ వీర్రాజు మాట్లాడారు. ఎంపీపీలు అడవి కృష్ణ, రామిశెట్టి సత్యనారాయణ, చందన ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు కురేళ్ళ బేబీ, బొర్రా సత్యవతి, ఈడే వెంకటేశ్వరమ్మ, ముంగర విజయ నిర్మల, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిళ్ళంగోళ్ళ శ్రీలక్ష్మి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, నాయకులు బొడ్డు నోబుల్, ముంగర నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, తిరుమాని రమేష్, మోట్రూ ఏసుబాబు, రాష్ట్ర హౌసింగ్, క్షత్రియ కార్పొరేషన్ల డైరెక్టర్లు గంటా సంధ్య, నంబూరి శ్రీదేవి, రాష్ట్ర మైనార్టీ నాయకులు హమీద్, మహమ్మద్ జహీర్, షేక్ రఫీ, కుసంపూడి కనకదుర్గారాణి, కలిదిండి ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ మండవల్లి సర్పంచ్ మోండా ఝాన్సీ, జిల్లా యాదవ సంఘ అధ్యక్షుల చదలబోయిన శ్రీనివాసరావు, బూరుబోయిన శ్రీనివాసరావు(బీఎస్సార్) పాల్గొన్నారు. తొలుత తాలూకా సెంటర్ నుంచి ఏఎంసీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రమాణస్వీకారంతో సందర్భంగా అభిమానులతో ప్రాంగణం నిండిపోయింది.

జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభం



పైపులైన్ల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొడాలి, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు జగనన్న కాలనీలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.164.54 లక్షలతో మంచినీటి సరఫరా పైపులైన్లతో పాటు కుళాయిల ఏర్పాటుకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక చేతుల మీదుగా శుక్రవారం పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి ఉప్పాల రాము, పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్లు కనుమూరి రామిరెడ్డి, తాళ్లూరి మాధవ్, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, శేషం గోపి, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకర్, సర్పంచులు కోటప్రోలు నాగు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ రాజేశ్వరి

కోసూరు(మొవ్వ): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత నిస్తుందని కోసూరు గ్రామ సర్పంచ్ పెనుమూడి రమేష్ పేర్కొన్నారు. కోసూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం ద్వారా 359 మంది వైద్య సేవలు అందుకున్నారు. ఈ శిబిరాన్ని మొవ్వ పీహెచ్‌సీ వైద్యాధికారిని సీహెచ్ రాజేశ్వరి ప్రారంభించగా డాక్టర్లు తేజశ్విని, గణేష్‌లు పలు పరీక్షలు చేసి వైద్య సేవలందించారు. ఆప్తమాలజిస్ట్ నాజాముద్దీన్ కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ సలహా కమిటీ జిల్లా సభ్యుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గోగినేని పెనుమాళ్లు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందచటమే కాకుండా వైద్య ఖర్చు రూ.25 లక్షలకు పెంచి పేదవాని ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పార్టీ నాయకులు డొక్కు కృష్ణ, వేములమడ రాంబాబు, సాంధ్ర విజయరామరాజు, దళపతిరావు శివరామ కృష్ణరాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు సహకరించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్ష

పమిడిముక్కల: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు పేదలకు రక్ష అని ఎంపీడీఓ కొండేటి వెంకటేశ్వరరావు తెలిపారు. అగినపర్రులో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ కోట మణిరాజుతో కలిసి ప్రారంభించారు. పేదవర్గాల వారికి ఉపయోగపడే విధంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచినట్లు చెప్పారు. కంటి వెలుగు కింద రోగులకు పరీక్షలు జరిపి, అవసరమైన వారికి ఉచితంగా శుక్లాలకు ఆపరేషన్లు చేస్తామని ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాజేష్ తెలిపారు. వైద్యులు బాలాజీ, ధనుష్, రాజేష్‌లు 540 మంది రోగులకు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కినేని సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, కార్యదర్శి ప్రసాద్, వైద్య సిబ్బంది కతూర, జ్యోతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్ఎంలో సంక్రాంతి ముగ్గుల సందడి



ముగ్గులను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి, న్యాయనిర్ణేతలు

పామర్రు: సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం స్థానిక యలమర్రురోడ్డులోని ఏఎన్ఎం హైస్కూల్‌లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రక రకాల ముగ్గులతో పాఠశాల ప్రాంగణం అంతా అందంగా తీర్చి దిద్దారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పామర్రు ఎంఈవో–2 జి. పద్మవాణి, చీఫ్ గెస్టులుగా లక్ష్మీకుమారి, వై.మృదుల, పి రంగవల్లీ వ్యవహరించారు. చిన్నారులు వేసిన ముగ్గులను పరిశీలించారు. జూనియర్, సీనియర్స్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక చేశారు. జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతిని ధాత్రి శరణ్య, ద్వితీయ బహుమతిని హేమశ్రీ, తృతీయ బహుమతి సీహెచ్ సమతశ్రీ గెలుచుకున్నారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి ప్రేమార్షిత, ద్వితీయ బహుమతి శ్రీజ చౌదరి, తృతీయ బహుమతి పూజిత సాధించారు. విజేతలైన విద్యార్థులను న్యాయ నిర్ణేతలు, ఏఎన్ఎం ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి, హెచ్ఎం డీ శామ్యుల్, ఉపాధ్యాయులు అభినందించారు.

రేపు హిందూ ఆత్మీయ సమ్మేళనం

గుడివాడరూరల్: ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న హిందూ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాసవీ ఇంటర్నేషనల్ పరివార్ జిల్లా అధ్యక్షుడు కూరాళ్ల శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. తన కార్యాలయం వద్ద శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం బంటుమిల్లిరోడ్‌లోని తాళ్లూరి కల్యాణ మండలంలో హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా శ్రీశైవక్షేత్ర పీఠాధిపతులు శివస్వామి, బ్రహ్మపథం విశ్వధర్మ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాచార్యులు, యోగసాధకులు హాజరువుతారన్నారు.